క్లుప్తంగా

నేటి నుంచి ఉచిత యోగ శిక్షణ

అద్దంకి రూరల్: శ్రీ సత్యసాయి ఆదిత్య యోగా గురూజీ వీరాస్వామి ఆధ్వర్యంలో అద్దంకిలోని వాసవి కల్యాణ మండపంలో గురువారం నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు గురూజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం 6 గంటలకు పరిచయ కార్యక్రమం శుక్రవారం నుంచి ఉదయం, సాయంత్రం శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు వైదనలో గడప గడపకు మన ప్రభుత్వం

బల్లికురవ: మండలంలోని వైదనలో గురువారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు చింతల పేరయ్య బుధవారం తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం నేడు

అద్దంకి: ప్రేమ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కంటి వైద్యుడు కె. షాలీమ్ రాజు బుధవారం తెలిపారు. ఉచితంగా మందుల పంపిణీ, అర్హులైన పేద వారికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు చేయిస్తామన్నారు.

నేడు కారంచేడు, పర్చూరులో ఆమంచి సమావేశం

మార్టూరు: కారంచేడులోని డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు కల్యాణ మండపంలో గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ పాల్గొంటారు. 'జగనే ఎందుకు కావాలంటే' అనే అంశంపై మండల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన ప్రతినిధులు తెలిపారు. 12 గంటల నుంచి పర్చూరు మండల సమావేశంలో పాల్గొంటారు.

రేషన్ సరుకులు పంపిణీ చేయండి

చీరాల టౌన్: బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ జీవి గుంట ప్రభాకరరావు హెచ్చరించారు. బుధవారం సరుకుల పంపిణీ పరిశీలించారు. ఆర్ఐ శేఖర్, వీఆర్వోలున్నారు.

రాధాకృష్ణ మందిరంలో భగవద్గీత పారాయణ

చీరాల అర్బన్: పట్టణంలోని పాపరాజు తోటలో గల శ్రీరాధాకృష్ణ మందిరంలో బుధవారం భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామాంజనేయ షణ్ముఖ మహిళా సమాజం 40 మంది మహిళలు భగవద్గీత పారాయణ చేశారు. నల్లూరి బ్రహ్మం, కె.రమేష్, గుర్రం రాఘవరావు, చెన్నకేశవులు, నారాయణరావు, రాంబాబు పాల్గొన్నారు.

పొదుపు గ్రూపులు అభివృద్ధి చెందాలి

చీరాల టౌన్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అందిస్తున్న రుణాలను పొదుపు మహిళలు సక్రమంగా వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ క్రాంతి పథకం ఏపీఎం సుబ్బారావు సూచించారు. మండలంలోని బుర్లవారిపాలెంలోని స్త్రీశక్తి భవనంలో సమావేశాన్ని నిర్వహించారు. మండల సమాఖ్య ప్రతినిధులు, సీసీ, సీవీలు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి



పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏఓ సుబ్బారెడ్డి

జె.పంగులూరు: పంట సాగు చేసే ప్రతి రైతు పంట నమోదు, ఇ- కేవైసీ తప్పని సరిగా చేయించాలని మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి అన్నారు. రేణింగవరంలో బుధవారం పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. పలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అద్దంకి చేరిన టీటీడీ ప్రచార రథం



ప్రచార రథంలోని స్వామివారిని దర్శించుకున్న భక్తులు

అద్దంకి రూరల్: తిరుమల తిరుపతి నుంచి బయలుదేరిన స్వామివారి ప్రచార రథం బుధవారం అద్దంకి చేరుకుంది. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం నుంచి పురవీధుల్లో తిరిగింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని వార్లు పోసి, కర్పూర హారతులు ఇచ్చారు.



కొత్తపేట వైద్య శిబిరంలో ఐసీడీఎస్ స్టాల్స్ పరిశీలిస్తున్న వెంకటేష్



రావినూతల కార్యక్రమంలో మాట్లాడుతున్న బాచిన కృష్ణచైతన్య



వైద్యులతో మాట్లాడుతున్న ఆమంచి

● విస్తృతంగా జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజారోగ్యానికి పెద్ద పీట

వేటపాలెం: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని ఆ పార్టీ నియోజ వర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం వేటపాలెం మండలం కొత్తపేట సచివాలయం-3 పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ముంగిటకే కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మాజీ సర్పంచ్ చుండూరు వాసు, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక అధికారి జె. దెబోరా, ఎంపీడీఓ రూతమ్మ, ఏపీఎం శ్రీనివాస్, వైద్యాధికారి శాంసన్, జేసీఎస్ ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, మారుబోయిన పాపారావు, శర్మ, డక్కుమల్ల బాబీ, మారుబోయిన గోపి పాల్గొన్నారు.

చీరాల: ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం గవినివారిపాలెం-1 సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తుందన్నారు. అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, ఆర్బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలాఫీసర్ షేక్ సత్తార్, తహసీల్దార్ జి.ప్రభాకరరావు, ఎంపీడీఓ నేతాజీ, ఏపీఎం సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్ శ్రీదేవి, చీరాల మండల జెసిఎస్ ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, గవిని సాంబయ్య, గవిని కోటేశ్వరరావు, గవిని ప్రసాద్, దబ్బుకూటి శ్రీను, పిట్టు నాగరాజు, పి.శ్రీను, బండారు జ్వాలా, ఎం.దేవేంద్ర పాల్గొన్నారు.



గవినివారిపాలెంలో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

ఇంటి ముంగిటకే వైద్యం

మేదరమెట్ల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం రావినూతల డాక్టర్లు కె.శశికళ, అనీష్ 275 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి, సర్పంచ్ విజయవీణ, ఎంపీడీవో సురేష్‌బాబు, ప్రత్యేకాధికారి ఉమ పాల్గొన్నారు.

జె.పంగులూరు: ముప్పవరంలో బుధవారం కృష్ణచైతన్య వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ వచ్చిన రోగులతో మాట్లాడగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. 20 మందిని పెద్ద ఆసుపత్రికి రిఫర్ చేశారు. సర్పంచ్ రౌతు సాంబశివరావు, ఎంపీటీసీ పూసల గంగాధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీడీఓ రామాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శివచెన్నయ్య, రైతు సంఘం నాయకుడు తోట రామాంజనేయులు, కామేపల్లి శివప్రసాద్ పాల్గొన్నారు.

యద్దనపూడి: జాగర్లమూడి గ్రామంలో 412 మంది రోగులు చికిత్స అందుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీడీఓ కృష్ణకుమారి, వైద్యాధికారులు సుభాషిణి, సుమన్‌రెడ్డి, వినీత, నిహారికా, హరికృష్ణ, వీరబాబు, సర్పంచ్ ఎమ్మెలమ్మ తమ్మా అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. స్వర్ణ ఉన్నత పాఠశాల ఆవరణలో హాజరు కావాలన్నారు. ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్ సర్పంచ్ ఎన్. ఖాజీబీ తిమ్మరాజుపాలెంలో ప్రారంభించారు. ప్రజలు సేవలను ఉపయోగించుకున్నారు. అలాగే ఎంపీడీఓ డి. విజయలక్ష్మి కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాలలో మాట్లాడారు. రక్తనమూనాల సేకరణ, హెల్ప్ డెస్క్, లేబరేటరీ, మందుల విభాగం పరిశీలించారు. బాపట్ల సహకార శాఖాధికారి, మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు, తహసీల్దార్ ఎస్. వెంకటరత్నం, స్వర్ణ పీహెచ్‌సీ వైద్యాధికారి షాలిని, డాక్టర్ సురేష్‌బాబు, ప్రత్యేక వైద్యులు డాక్టర్ శాంతివైష్ణవి, డాక్టర్ భావన్నారాయణ, డాక్టర్ సాయికృష్ణ, హెచ్ఈ మీనాకుమారి, హెచ్‌వీ మాధురీ సిఫోరా, శంకర్ పాల్గొన్నారు.

ఇడుపులపాడు (చినగంజాం): గ్రామంలో బుధవారం సర్పంచ్ బండారు సుమతి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి రమేష్ బాబు క్యాంపును పర్యవేక్షించారు. ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఈఓఆర్డీ శ్రీనివాస్ పర్యవేక్షించారు. సీహెచ్‌ఓ కోటేశ్వరరావు, కార్యదర్శి శేషగిరిరావు, సహస్ర, మౌళి, ప్రభావతి పాల్గొన్నారు.

బల్లికురవ: మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం వేమవరంలో పరిశీలించారు. 15 మందిని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్‌కు సూచించారు. ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, తహసీల్దార్ కె.రవిబాబు, ఎంఈవో రమేష్‌బాబు, సర్పంచ్ డీవీఎస్ చౌదరి పాల్గొన్నారు.

వైద్యసేవల్లో సరికొత్త అధ్యాయం

మార్టూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష పేరుతో అన్ని వర్గాలకు ఆరోగ్యాన్ని అందిస్తున్నారని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మార్టూరు సచివాలయం పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారన్నారు. జెడ్పీవైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఎంపీపీ భుక్యా శాంతిబాయి, ఎంపీడీఓ నితిన్, ఉపసర్పంచ్ కాకోలు రామారవు, మాజీ డైరీ చైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



ముప్పవరం వైద్య శిబిరానికి హాజరైన రోగులు



జాగర్లమూడిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



కొడవలివారిపాలెంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ షాలిని



ఇడుపులపాడులో పాల్గొన్న వైద్య సిబ్బంది



వేమవరంలో కిట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

జగనే సీఎంగా కావాలంటున్న ప్రజలు

యద్దనపూడి: రాజకీయాల్లో నైతిక విలువలు పాటిస్తూ ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. బుధవారం తనుబొద్దివారిపాలెంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి అనే కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రూ.2.30 లక్షల కోట్లను పేదల ఖాతాల్లో జమచేసి భరోసా ఇచ్చిన కారణంగా ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపు ఉన్నారన్నారు. స్కిల్ స్కామ్‌కు పాల్పడి ప్రజాధనాన్ని దోచుకున్నందుకే చంద్రబాబు జైల్లో కటకటాలు లెక్కపెడుతున్నారని విమర్శించారు. ఎల్లో మీడియా మాత్రం టీడీపీకి వత్తాసు పలుకుతూ ప్రజలను మభ్య పెడుతూ విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ, మండల కన్వీనర్ షేక్ శ్రీనివాసుబాబు, జేసీఎస్ కన్వీనర్ ధూళ్లిపాళ్ల వేణు, మాజీ ఎంపీపీలు దొడ్డా బ్రహ్మానందం, ముప్పల రాంబాబు, సర్పంచ్ చల్లా అన్నపూర్ణమ్మ, సీనియర్ నాయకులు వీరారెడ్డి, బసివిరెడ్డి, రామిరెడ్డి, తనుబొద్ది మస్తాన్‌రెడ్డి పాల్గొన్నారు.



పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఆమంచి కృష్ణమోహన్

ఆమంచికి సత్కారం



మార్టూరులో అమంచిని సత్కరిస్తున్న కాలేషా వలి, పార్టీ నాయకులు

మార్టూరు: వైఎస్సార్ సీపీ పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్‌ను బుధవారం పార్టీ నాయకులు సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షుడుగా పఠాన్ కాలేషా వలిని మూడో నియమించడానికి సహకరించిన కృష్ణమోహన్‌ను, పఠాన్ కాలేషా వలి పూల మాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. కాకోలు రామారావు, రాజా నాయక, గడ్డం మస్తాన్ వలి సులేమాన్, కొండ మస్తాన్, సుకుందరావు పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు మహోత్సవం



ఉరుసు మహోత్సవంలో పాల్గొన్న కృష్ణచైతన్య

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో వెలసిన హజరత్ సయ్యద్ కరిముల్లాషా ఖాదరి 40వ గంధ ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య బుధవారం రాత్రి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, ఏఎంసీ వైస్ మాజీ చైర్మన్ యర్రం రత్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు జజ్జర ఆనందరావు, పేరం నాగలక్ష్మి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య మొక్కలపై అవగాహన



వేటపాలెం: నర్సరీలో మొక్కలు పరిశీలిస్తున్న ఏడీఏ ఏఫ్రాయిమ్



కొరిశపాడులో అధికారులతో రైతులు

వేటపాలెం: ఔషధ, ఆయుర్వేద జీవ వైవిధ్య మొక్కల గురించి రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చీరాల వ్యవసాయ శాఖ ఏడీఏ ఏఫ్రాయిమ్ తెలిపారు. అక్కాయిపాలెం పంచాయతీ లక్ష్మీపురంలో గల జీవవైవిధ్య నర్సరీని బుధవారం సందర్శించారు. భూసారం పెంపుతో పాటు నాణ్యమైన దిగుబడులు అందుకోవచ్చని తెలిపారు. యజమాని శవనం చంద్రా రెడ్డి పాల్గొన్నారు.

మేదరమెట్ల: చీడ పీడలు, తెగుళ్లపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు బుధవారం మేదరమెట్లలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీహెచ్ఏ జాను మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు వచ్చే పద్ధతులు పాటించాలన్నారు. అద్దంకి డివిజన్ ఎంటీ అశోక్‌కుమార్, యూనిట్ ప్రతినిధి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేవస్థానానికి 10 కుర్చీల వితరణ

అద్దంకి రూరల్: రోటేరియన్ ఊటుకూరి రామ కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా బుధవారం రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో స్థానిక వేలమూరిపాడు రోడ్డులోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానానికి 10 కుర్చీలు అందించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు చిన్ని మురళీకృష్ణ, సెక్రటరీ చప్పిడి వీరయ్య, నర్రా శ్రీలక్ష్మి, మాలాది శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు, అన్నంగా సుబ్బారావు, చందలూరి కృష్ణ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దొడ్డపనేని భాస్కరరావు, గద్దమడుగు ఆంజనేయులు పాల్గొన్నారు.



కుర్చీలు అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చీరాల: మండలంలోని పిట్టువారిపాలెం పంచాయతీ పరిధిలో బుర్లవారిపాలెం సచివాలయం పరిధిలో రూ.18 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు బుధవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ శంకుస్థాపన చేశారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, బుర్ల చిన్న వెంకటేశ్వర్లు, పిట్టు పోలయ్య, గవిని యానాదిరావు, గవిని నారాయణ, దేవరపల్లి అబ్రహం, మల్లారపు ఏసురత్నం, బోయిన స్వాములు పాల్గొన్నారు.



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న కరణం వెంకటేష్



ఈపురుపాలెంలో గుంపులుగా సంచరిస్తున్న శునకాలు

శునకాల హల్‌చల్

చీరాల టౌన్: మండలంలో మేజర్ గ్రామ పంచాయితీ అయిన ఈపురుపాలెం గ్రామంలో శునకాలు హల్‌చల్ చేస్తున్నాయి. గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు అంతర్గత రహదారుల్లో సైతం గుంపులుగా సంచరిస్తున్నాయి. పద్మనాభునిపేట, నలబై ఇండ్ల కాలనీ, పురుగుల పేట, గాంధీపార్కు సెంటర్, పాత మునుసుబుగారి వీధి తదితర ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. నాలుగు రోజుల క్రితం గ్రామంలో ముగ్గురిపై దాడి చేసి గాయపరిచాయి. రోడ్ల వెంట సంచరిస్తున్న ప్రజలపై శునకాలు దాడులకు పాల్పడుతుండటంతో గ్రామస్తులు భయాందోళనలు చెందుతున్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేయాలి



డీపీఎం విధానంపై అవగాహన కల్పిస్తున్న డీపీఎం వాణిశ్రీ

యద్దనపూడి: విదేశీ పరిజ్ఞానాన్ని వదిలిపెట్టి పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం రైతులు అవలంబించేలా సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించాలని బాపట్ల జిల్లా డీపీఎం వాణిశ్రీ సూచించారు. బుధవారం యనమదలలో బీడు భూముల్లో కూడా డీపీఎం మోడల్ విధానం ద్వారా కొన్ని రకాల పంటలు సాగుచేసుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఏపీసీఎన్ఎఫ్ స్టేట్ కార్యాలయ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ కాలుష్య రహిత ఆహర ఉత్పత్తులను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. జిల్లాలోని 13 మండలాల ఎంటీలు, ఎల్‌వన్‌లు, ఎల్‌టూలు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడుకు చెందిన దోగిపర్తి ఉమామహేశ్వరరావు బుధవారం గుంటూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో మృతి చెందారు. నామినీ అయిన భార్య వెంకటలక్ష్మికి మట్టి ఖర్చుల నిమిత్తం స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామసుబ్బారెడ్డి చేతుల మీదుగా రూ.10 వేల బీమా నగదు అందజేశారు. సర్పంచ్ పి.వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, ఎంపీటీసీ అంకమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.